గంట కొట్టారు. పిల్లలు బిలబిలమంటూ బయటకు వచ్చారు. అదిచూసి సుబ్బయ్య చుట్టపడేసి దుకాణంముందు కూర్చున్నాడు. 'రండి రండి' అని కేకవేస్తూ

# సత్తలు నిర్ణయం

## చెల్లూరి సీతారాజేశ్వరరావు



కానీ రోజులా రద్దీగా లేదు సుబ్బయ్యవద్ద. మందంగా వుంది. పిల్లలు అడపా దడపా వస్తున్నారు. సుబ్బయ్య ఆశ్చర్యపోయాడు. రోజూ బిలబిలమంటూ వచ్చి 'తాతా ... అదియ్యి ... యిదియ్యి' అంటూ గోలచేసే వాళ్లందరూ యివాళ దుకాణాన్ని ఎందుకు బహిష్కరించినట్లు? సుబ్బయ్య మాసిపోయిన గడ్డాన్ని రాసుకుంటూ చుట్టూరా ఉన్న చనక్కాయలు, బఠాణీలు, బిళ్లలు, చేగోడీల పళ్లాలను దీనంగా చూస్తూ కూర్చున్నాడు.

మళ్లీ లోపల గంట కొట్టారు. పిల్లలు నెమ్మదిగ లోపలికి వెళ్లిపోతున్నారు అమ్ముడు కాని సరుకుని విసుగ్గా చూస్తూ, యింక మళ్లీ ఇంటిగంట కొట్టేదాకా ఎవరూ రారని నిశ్చయించుకుని లేచాడు. ఎదుర కనిపిస్తున్న దృశ్యం ... సుబ్బయ్యని కలవరపెట్టింది. వేపచెట్టుక్రింద గంటవాయిస్తూ, యిరవై యేళ్ల కుర్రాడు పీచుమిఠాయి అమ్ముతున్నాడు. గంటకొట్టినా కొద్దిమంది పిల్లలు యింకా అక్కడ వున్నారు.

"ఇదా కారణం?" సుబ్బయ్యకి అర్థమైంది.

సుబ్బయ్యకి అరవైయేళ్ళుంటాయి. అప్పటిదాకా బ్రతుకుతెరువుకోసం కఠినంగా పరిశ్రమ చేశాడు. రక్తంలో బలం పోయింది. [illegible] భార్యకూడా కాలం చేసింది. దాంతో సుబ్బయ్య మానసికంగా చాలా విసిగిపోయాడు. కష్టంచెయ్యడం యిదివరకులా సాగడంలేదు. పెళ్లీడుకొచ్చిన ఒక్కతే కూతురుంది. ఆమె నాలుగిళ్లలో చాకిరి చేసి అంతో యింతో తెస్తుంది. సుబ్బయ్యకూడా తినుబండారాలు అమ్ముతూ కాలక్షేపం చేస్తున్నాడు.

పిల్లలు అంతా వెళ్లిపోయాక సుబ్బయ్య ఆ కుర్రాడి దగ్గరికి నడిచాడు. వాడు వేపచెట్టుక్రింద కూర్చుని డబ్బులు లెక్కపెట్టుకుంటున్నాడు. పదిపైసలు, పావలాలు మెరుస్తున్నాయి. సుబ్బయ్య ఈర్ష్యగా చూశాడు. రోజూ తనదగ్గర అంతా డబ్బొచ్చేది. ఇవాళ శనిలావచ్చి వీడు తన్నుకుపోయాడు.

"ఎంత అమ్మావ్ కుర్రాడా?" సుబ్బయ్య సాధికారంగా అడిగాడు.

వాడు లెక్కపెట్టడం పూర్తిచేసి, డబ్బులు సంచీలో పోసి జేబులో పెట్టుకున్నాడు.

"పంతొమ్మిది రూపాయలు" అన్నాడు సగర్వంగా.

"నాకు సున్నా చుట్టావ్" సుబ్బయ్య మాటల్లో దిగులు, నిస్సాయత్వం వున్నాయి.

వాడు నవ్వాడు. చారల చొక్కా లోనుంచి బీడీతీసి వెల్గించాడు. పీచుమిఠాయి డబ్బాలు సైకిల్ కి తగిలించుకుని, "పొప్తముండాలి." అన్నాడు పొగవదుల్తూ.

వాడిమాటల్లోని నిర్లక్ష్యం, సుబ్బయ్యని చాల బాధపెట్టింది. కోపం పొంగింది. దారి లేక అణచుకుంటూ "నీ పేరేమిటి" అని అడిగాడు.

"సీను..." అంటూ సైకిల్ ఎక్కాడు.

వదిలింది పీడ అనుకున్నాడు సుబ్బయ్య. తిరిగి దుకాణం దగ్గరికి వచ్చాడు. మధ్యాహ్నం యింటర్వెల్ లో అమ్మగలనని సుబ్బయ్య ధైర్యం చెప్పుకున్నాడు.

హైస్కూలుకి ఎదురుగా పుస్తకాల షాపువుంది. అక్కడే అరుగుమీద సుబ్బయ్య తన దుకాణాన్ని తెరుస్తాడు ప్రొద్దుటనుంచి సాయంత్రం దాకా. మరో వైపున ముసలి సాహేబు బట్టలు కుడుతూంటాడు. సుబ్బయ్య ఖాళీగావుండటం చూసి దగ్గుతూ దగ్గరికి వచ్చాడు.

"పళ్లాలు నిండుగా వున్నాయ్!"

"ఆ దరిద్రుడు వచ్చాడు కదా..."

"కొత్తవాటికోసం పిల్లలు ఎగబడ్తారు"

సరిగ్గా రెండయ్యేసరికి సీను మళ్లీ వచ్చాడు. సుబ్బయ్య గుండెల్లో రాయి పడింది. ఆ గంట లోనూ పావలా రావడం బ్రహ్మాండమయింది.

"వెళ్లినవాడివి మళ్లీ వచ్చావేం?" సుబ్బయ్య కోపంగా దగ్గిరికెళ్లాడు.

"ఏం రాకూడదా యేం?"

"ఇక్కడ చాలా కాలంనుంచి నేనే అమ్ముకుంటున్నాను."

"నిన్ను నేను పొమ్మనడం లేదే తాతా ... ఎవరి కిష్టమైనవి వారు కొనుక్కుంటారు."

సుబ్బయ్య మాట్లాడలేకపోయాడు.

సాయంత్రం దాకా సినిమాదగ్గర, పార్క్ దగ్గర తిరిగి సగంఅమ్మి అశాంతిగా సుబ్బయ్య గుడిసె చేరుకున్నాడు.

"ఏటయ్యా...సీకటిపడిందేం?" సీతాలు చేపలు అరగతీస్తూ అడిగింది.

సుబ్బయ్య పెట్టె లోపలపెట్టి, లోపల నుంచి నులకమంచం బయట పడేసుకుని పడుకున్నాడు. మనసు తిక్కగా వుంది.

# సీతాలు నిర్ణయం

"కొంత టీవుంది ... ఎచ్చసేసి యివ్వ నేటి?" సీతాలు లోపలనుంచే కేకేసింది. తండ్రి ముభావంగా వుండటం ఆ పిల్లకి అదోలావుంది.

"సెయ్యి."

టీ త్రాగాక సుబ్బయ్యకి శక్తి వచ్చింది. చుట్ట కాలుస్తూ జరిగిందంతా చెప్పాడు. సీనుని బండబూతులు తిట్టాడు, మాటకోసారి. "అన్నేయం సీతా ... నాజాగా కొచ్చి ఆడు ఏపారం సేత్తాడా? ధరమం లేదా ... సి ... జాతిలేని ఎదవ ... సేసిన ఎవ్వారానికి యికిలిత్తాదు సచ్చినోడు. సుబ్బయ్యతో చెలగాటం పెమాదమని తెలియదు సవటకి...రేపు యిదే ఏసం యేత్తే సంపేత్తాను."

**శునక కస్టమ్స్ అధికారులు**

విమాన ప్రయాణీకులు తమ సామాన్లలో ఏవైనా మారక ద్రవ్యాలు దొంగ రవాణా చేస్తున్నారేమో కనిపెటడానికి అమెరికా కస్టమ్స్ అధికారులు ఓ 100 కుక్కలకి శిక్షణ యిచ్చారట. ఈ కుక్కలు యింతవరకూ 346 మిలియన్ డాలర్ల విలువచేసే మాదక ద్రవ్యాలని 'వాసన' పట్టేశాయి.

మర్నాడు సుబ్బయ్య వెళ్లేసరికే సీను అక్కడ వున్నాడు.

ప్రక్కలో పాముని చూసినట్లయింది.

"ఏం తాతా లేటయిపోయినాది?" సీను నవ్వుతూ అడిగాడు.

స్నేహంలోని ఎగతాళి వేళాకోళమయితే, విరోధంలోని చమత్కారం కూడా అపహాస్య మవుతుంది. సీనుకి సమాధానం యివ్వలేదు సుబ్బయ్య. దుకాణం తెరిచి సీరియస్‌గా కూర్చున్నాడు. సీను సాహేబు కొట్లో కూర్చుని ఏవో కబుర్లు చెబుతున్నాడు. తన విరోధితో సాహేబు మాట్లాడ్డం సుబ్బయ్యకి కష్టంగానే వుంది. వీడూ వాడి పక్షమే .. రెండు వుండలు పెట్టేసరికి తిరిగిపోయాడు. 'సీ...సన్నాసి' అంటూ సుబ్బయ్య పళ్లు కొరికాడు సాహేబు చాలా దుర్మార్గుడిగా కనిపించాడు.

ఇంటర్వెల్ అయ్యాక సాహేబు వచ్చి సుబ్బయ్య దగ్గర కూర్చున్నాడు. అప్పటికే సీను వెళ్లిపోయాడు. "ఆ కుర్రాడికి ఎవరూ లేరుట సుబ్బయ్యా... ఏలూరు నుంచి వచ్చి ఇక్కడే వుంటున్నాడుట."

"ఎక్కడ సత్తే ఎవరిక్కావాలి?"

సాహేబు యింకా తను తెలుసుకున్న సీను వివరాలు చెబుతున్నాడు. సుబ్బయ్యకి వినాలని పించలేదు. "నాకేం సెప్పకు..."

సాహేబు నొచ్చుకుంటూ వెళ్లిపోయాడు.

సుబ్బయ్య చాలా అశాంతిగా కూర్చున్నాడు. ఇంతలో మెరుపులాంటి ఆలోచన తట్టింది నెమ్మదిగా స్కూలు లోపలికి నడిచాడు. హెడ్‌మాష్టారు మేడదిగివస్తున్నారు. సుబ్బయ్య రెండు చేతులూ ఎత్తి నమస్కరించాడు.

"ఏం సుబ్బయ్యా......యిలా వచ్చావ్?"

కంగారు పడ్డాడు సుబ్బయ్య. అటు యిటు సాగదీసి చెప్పాడు చివరికి "శానా అన్యాయం జరిగిపోతున్నాది సామీ... ఆడు పడ్డోడు... నాలుగీధులు తిరుగుతాడు నానేం సెయ్యను. ఇస్కూలునే నమ్ముకుని ముద్ద తింటున్నా... ఆడొచ్చి పడగొట్టేసినాడు"

"నేను చెప్తాలే" హామీ యిచ్చారు తన గదిలోకి నడుస్తూ.

గేటు అవతల జరిగే విషయానికి తనేం చెయ్యగలడు? న్యాయం చెప్పడానికి తను సరిపోతాడా? అయినా సీనుని రావద్దని ఎలా చెప్పడం? హెడ్‌మాష్టారికేం తోచలేదు.

ఆయన హామీవల్ల సుబ్బయ్యకి ధైర్యం రాలేదు.

రెండు గంటల యింటర్వెల్ లో సుబ్బయ్య కొత్త పథకం ఆలోచించాడు. అన్ని రేట్లు తగ్గించేశాడు. అందరికీ తెలిసేలా గట్టిగా అరిచాడు.

అమ్మకం సుమారుగా జరిగింది.

సీను వెళ్లే ముందు వచ్చి "రేట్లుతగ్గిస్తే నష్టపోయేది ఎవరో తెల్సా... నువ్వే ..నాకేం ఫరవాలేదు. రోజా పది ఎలాగూ సంపాదిత్తా నే సెప్పేది యినుకో!" అన్నాడు.

"నువ్వు ఎవడివిరా?" సుబ్బయ్యలో ముసలి పౌరుషం తొంగిచూసింది.

సీను ఏం కోపం తెచ్చుకోలేదు. సైకిలు స్టాండువేసి అరుగు ఎక్కాడు. "ఎందుకు తాతా నామీద కోపం... నేనూ బతుకు తెరువుకోసం యిదవుతున్నా. పొట్టకోసం

## రాసిన ముత్యాలు
### శ్రీ సోమసుందర్

ఇల్లు కట్టదలచినవాడు
చేవగల కలపా
ఇటుకరాయీ సున్నమూ వగైరా
సమకూర్చుకోవడం వివేకం
పూర్వకావ్య మహారణ్యాలలో
చేవగల వృక్షాలు బోలెడు!

పాటు సెయ్యద్దా?"

"ఈడ సెయ్యడానికి వీల్లేదు...ఇది నా త్తలం."

"పిల్లకాయల్ని నేనేం నీకాడకి ఎల్లద్దన్నానా ?"

"నా కనవసరం బే...... ఈడకి రాకు అంతే..."

"నా సరకంతా అయిపోయింది... నీది అమ్మిపెట్టమంటే చనంలో అమ్ముతా... ఏవంటావ్?" సీను తాత కోపాన్ని మళ్లించటానికి ప్రక్కదారి తొక్కాడు.

"నీ వుప్కారం నాకేం వద్దు ఫో...... నానంత ఎదవను కాను."

సుబ్బయ్య రోజూలాగే దిగులుగా యింటికి చేరుకున్నాడు.

సీను ప్రతిరోజు క్రమంతప్పకుండా వస్తున్నాడు. రోజుకో కొత్తరకం తెచ్చి వేడివేడిగా అమ్మేస్తున్నాడు. సుబ్బయ్య దుకాణం నిండుగా వుంటోంది. సీను తనని లెక్క చెయ్యకుండా రావడం, పూర్తిగా వోడించి వెయ్యడం చాలా బాధగా వుంది. దీనికిసాయం అమ్మకాలు లేక ఆర్థిక పరిస్థితి కూడా తల్లక్రిందులయిపోయింది. సుబ్బయ్యలో యిదివరకటి ఉత్సాహంలేదు.

"ఇప్పుడేటయిందీ... మనం ఆ ఎదవతో పేచీ దేనికి? ఏదో మరో యాపారం సేసుకుందాం... కట్టపడితే దేనికైనా లాభం వత్తాది..." సీతాలు ధైర్యం చెప్పింది.

"ఇసయం నీకు తెలియదే కూతురా?' తన బాధ ఆమెకి తెలియలేదని భావించాడు.

ఇంతలో షష్టి తీర్థం వచ్చింది. ఆ

## సీతాలు నిర్ణయం

చుట్టుపక్కల పెద్ద తీర్థం జరుగుతుంది. సుబ్బయ్యకి కొత్త ఆలోచన వచ్చింది. తీర్థంలో దుకాణం వెయ్యడం.

"నువ్వు ఏం సేత్తావే? నేనూ వత్తాలే..." సీతాలు అన్నది.

సుబ్బయ్యకి కొండంత ధైర్యం వచ్చింది. రకరకాల తినుబండారాలతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశాడు. ఈ మధ్య వచ్చిన నష్టం తీర్థంద్వారా తీరిపోవాలని కలలుకన్నాడు.

సుబ్బయ్య ఆలయంలో వెళ్ళొచ్చి బయటికి వచ్చాడు. తీర్థం హడావిడిగా వుంది. ఎటు చూసినా జనం. రాచుకుంటూ పోతున్నారు. పిల్లల హడావిడి చెప్పనక్కరలేదు. సుబ్బయ్య ప్రసాదం తింటూ తన దుకాణంకేసి నడుస్తున్నాడు. 'తప్పుకోండి' అని వెనకనుంచి మాట స్వరాన్ని బట్టి వెనక్కి చూసి దిమ్మెరపోయాడు.

సీను! పెద్ద పెట్టె మోసుకు వస్తున్నాడు. గళ్ళ చొక్కా... నీలం నిక్కరూ! దూరాన్నుంచి రావటంవల్ల చెమటలు పట్టాయి.

సుబ్బయ్య నాలుగు అడుగుల్లో దుకాణం చేరుకున్నాడు సీతాలుతో చెప్పడానికి. కాని కొట్టు ఎక్కడా ఖాళీలేదు. జనం 'అవియ్యి... యివియ్యి' అంటున్నారు సీతాలుకి ఎక్కడా వూపిరి తిరగటంలేదు. సుబ్బయ్య తనుకూడా సాయం చేశాడు. జనం తగ్గాక చెప్పాడు.

"వాడు తగలడ్డాడేవ్?"

అప్పటికే సీను వచ్చి పూలకొట్ల ప్రక్కన రెండు తడికలు వేసి దుకాణం తయారు చేశాడు సుబ్బయ్య,'సీను' అంటూ చెయ్యెత్తి చూపించాడు. జనంలోనుంచి అస్పష్టంగా చూసింది సీతాలు. "వాడిపని సున్నేలే!" తండ్రికి ధైర్యంచెప్పింది.

మధ్యాన్నం రెండుగంట లయింది. తీర్థం కొస్త పలచబడింది. సీతాలు యింటి దగ్గర నుంచి తెచ్చిన కారీయర్ తీసి తండ్రిని భోంచేయమంది. సుబ్బయ్య దుకాణం వెనకాలకిపోయి కంగారుగా రెండు ముద్దలు తినేశాడు.సరుకులో ఎనిమిదివంతులు అమ్ముడయిపోయింది. వచ్చే లాభాల అంకెలు ఉత్సాహాన్నిస్తున్నాయి.

"తినేసిరావే పిల్లా ... నేకూర్చుంటా" చుట్ట వెలిగించి సుబ్బయ్య వచ్చాడు.

సీతాలు వెళ్ళగానే సీను వచ్చాడు. మనిషి వుత్సాహంగా లేడు. సుబ్బయ్యని అడిగి అగ్గిపెట్టె తీసుకుని బీడీ వెలిగించాడు.

"ఎన్నొందలు అమ్మినావురా?" సుబ్బయ్య ధీమాగా అడిగాడు.

"అంతా నష్టమేతాతా ... పదిరూపాయిలు అమ్మినా... ఇక్కడ పాలకోవా ఎవరూ తినరేమో ?" అది సుబ్బయ్యకి శుభవార్తలా తోచింది. "ఏపారాలంటే గేంబిలింగులు సీనూ!"

సీతాల వచ్చి మరో బల్లమీద కూర్చుంది. సీను పరాజయంవార్త సుబ్బయ్య మహోత్సాహంగా చెప్పాడు. వాడు తండ్రికి విరోధయినా, దిగాలుగా వున్న ముఖాన్ని చూసి ఆ భావాన్ని పెంచుకోలేక పోయింది.

"ఈ బుల్లి ఎవరు ?" సీను పరీక్షగా చూస్తూ అడిగాడు.

"నాకూతురు..."

యిలాంటి పడుచమ్మాయి దుకాణంలో వుంటే పచ్చగడ్డికూడ అమ్ముడుపోతాది. ఇది తన పెతిబ అనుకుంటాడు సుబ్బయ్య. అయినా ఈపిల్ల తండ్రిలా లేదే...యిసురుగా బడాయిగా ఓమాటయినా చెప్పిందా ? లేదు. ఎందుకు సెబుతాది మంచమ్మాయి?

సీతాలుమీద మంచి అభిప్రాయం పెంచుకుని కదిలాడు సీను.

"కూడుతినలేదేటి నీర్సంగా వున్నావు?" జాలిపడి అడిగింది సీతాలు.

వెళ్లబోయేవాడు వెనక్కితిరిగి, "సరుకు చేయడంలో అన్నం మర్సిపోయాను. అయినా నాకేంబాదలేదు ... నా లోజులు అన్నం లేకుండ వుంటా. ఇందాకానే రొట్టిముక్క తిని టీత్రాగా. రాత్రిదాకా పెమాదంలేదు." అని నవ్వాడు.

వాడలా కూతురుతో పబ్లిగ్గా ఛలోక్తిగా మాట్లాడటం సుబ్బయ్యకి రుచించ లేదు "పోరా... దుకాణం వదిలి గంటయింది ... ఇలాగయితే ఏం అమ్ముతావ్?" కఠినంగా అన్నాడు

అయిదయ్యేసరికి సీతాలు సరుకునిండా అమ్మేసింది. సుబ్బయ్య సామానులు సర్దుతూ కళ్ళుతిరిగి వెనక్కి పడిపోయాడు. సీతాలు నీళ్లు చల్లింది. అయినా సుబ్బయ్య లేవలేదు భయపడి "సీనూ...సీనూ..." అంటూ కేక వేసింది. సీను వచ్చాడు.

"ముసలాడు అయిరానుపడితే యిట్టాగే

# వారఫలం

మహేష్

**31-10-1975 శుక్రవారం మొదలు**
**6-11-1975 గురువారం వరకు**

**మేషం :—** వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఎవరితోను మాటపట్టింపులు తగవు.

**వృషభం :—** సాహసిక వ్యవహారాలు బాగుంటాయి నూతన విషయాలను తెల్సుకొంటారు. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వారం ఆఖరులో ప్రయాణాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అలంకార వస్తువులుకొంటారు.

**మిధునం:—** మీ మంచితనమే మీకు ఇబ్బంది కలిగించగలదు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

**కర్కాటకం:—** మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**సింహం :—** మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**కన్య :—** వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. రావలసిన డబ్బు

---



వుంటాది.'' అంటూ సీను కాసిని నీళ్లు కొట్టి బట్టలు వదులు చేశాడు. తన తువ్వాలుతో విసిరాడు.

సుబ్బయ్య కళ్లు తెరిచాడు.

''నడవలేడేమో! బండి తీసుకురానా ?'' సీతాలుని అడిగాడు.

సీతాలు తల ఆడించింది. ''అక్కర్లేదు'' అన్నాడు సుబ్బయ్య లేచి కూర్చుని.

''అదేటయ్యా ... అంతదూరం ఎట్టా నడుత్తావ్ ?''

''ఫరవాలేదేశ్...'' ఖరారుగా అన్నాడు. సీను తమతో యింటికి రావడం సుబ్బయ్యకి నుతారామూ యిష్టంలేదు.

ముఖం ఎరుపు చేసుకుని సీను కదిలాడు.

* * *

రోజా స్కూలుదగ్గర సీను మామూలుగానే అమ్ముతున్నాడు. కాని పదిరోజులయినా సుబ్బయ్య కనిపించక పోవడం అతడికి బాధగానేవుంది. ఆరోగ్యం బాగాలేదా లేక కొత్త వ్యాపార మేదయినా చేస్తున్నాడా సీను తెల్సుకోలేకపోయాడు. అక్కడికి నలుగురయిదుగుర్ని అడిగాడు ఎవరూ సరిగ్గా చెప్పలేదు, ఇంతలో సంక్రాంతి సెలవులకి స్కూలు మూసివేశారు.

సీను ఆరోజు సినిమాహాలు దగ్గర వడలు, చేగోడీలు అమ్ముతున్నాడు. రిలీజ్ సినిమా కాబట్టి జనంబాగానే వున్నారు. సీను ఉత్సాహంగా అరుస్తూ తిరుగుతున్నాడు.

''సీనూ!''

సీను వెనక్కితిరిగాడు. సీతాలు వస్తున్నది. సీను ఆమెదగ్గిరికి నడిచాడు. తోటకూర కాడలా వాడిపోయింది ముఖం. ''అలా వున్నావేం ?''

''దరమాసుపత్రి నాపేనం పీల్చివేత్తనాది. సీకటితోపోతే యిప్పుడు పారబోస్తున్నారు మందు...సీ...గోరం... ఒక్కటీదయలేదు. ఎదవ మద్దులు...''సీతాలు ఆవేశం వ్యక్తపరిచింది.

''ఎలావుంది తాతకి!''

''నేను సత్తున్నాను...'' సీతాలు నీర్సంగా ప్రక్కనున్న అరుగుమీద కూర్చుంది.

సీను ఏం ప్రశ్నించలేదు. ఎదురుగా వున్న హోటల్లోనుంచి నాలుగిడ్లీలు, టీ తీసుకు వచ్చాడు. సీతాలు వద్దన్నది. సీను వూర్కోలేదు. టిఫిన్ తిన్నాక సీతాలులో సత్తువ చేరుకున్నది.

''తాతకోసం పదిరోజులనుంచీ సూత్తున్నా ఏడా కనిపించడే ... మీకొంప తెలీదు వద్దామంటే. సాయంత్రం వత్తాలే!'' అన్నాడు సీను.

సీతాలు లేచి నిలబడింది. మాటలతో కాలక్షేపంచేసి అతడి అమ్మకం పాడుచెయ్యదల్చుకోలేదు.ఇంటివివరాలుచెప్పి,''ఎగేయకు... రా...'' అని చెప్పి నడిచింది.

సీను వచ్చేటప్పటికి సుబ్బయ్య మంచం మ్మీద పడివున్నాడు. కీళ్లవాతం. సీతాలు శక్తిమేరకి వైద్యం చేయిస్తోంది. అయినా సుబ్బయ్య కోలుకోవడంలేదు. నిలవసొమ్ము అంతా అయిపోయింది. సీతాలు తండ్రికోసం సరిగ్గా పనికిపోవడంలేదు.

''ఎలావుంది యాపారం ?'' సుబ్బయ్య నీర్సంగా అడిగాడు.

సీను మౌనంగా కూర్చున్నాడు. సుబ్బయ్యే తనరోగం గురించి చెబుతున్నాడు. సీతాలు కష్టపడిపోతూందన్నాడు. సంసారం ఈరోగం పేరుచెప్పి గుల్లయి పోతూందన్నాడు.

సీతాలు దిగులుగ గుమ్మంలో కూర్చుని వుంది.

''రేపు డాకటర్నితీసుకొత్తా.ఆయనసెయ్యి చాలామంచిది. ఏ రోగ మయినా చిటికెలో తీసేత్తాడు తాతా!''

సుబ్బయ్య సంతోషించాడు. ఈ అనారోగ్యంవల్ల వ్యాపారమూ పడిపోయింది. ఇల్లు గడవటమూ కష్టంగా వుంది. సీను మీద విరోధం క్రమంగా తగ్గసాగింది.

''నీకెందుకులే కటేసం ?'' అంది సీతాలు.

సీను చిన్నగా నవ్వాడు. కాస్సేపు మౌనంగా కూర్చుని వెళ్లిపోయాడు.

మర్నాడుమధ్యాన్నం సీను వైద్యుణ్ని కూడ తీసుకువచ్చాడు. అతడి పేరు రామస్వామి. సుబ్బయ్యని పరీక్షించి, సంచిలో నుంచి రెండు మందులు తీసిచ్చాడు.

''పదిరోజులీటిని మింగు ... నీ రోగం దెబ్బకి జెండా ఎత్తేత్తాది. కాని నువ్వు యిస్రాంతిగా వుండాలి. కట్టపడాలంటే సెరీరం వొప్పుకోదు. దాన్నిబట్టి పోవాల'' అంటూ ఉపన్యాసం యిచ్చాడు.

సీను రెండురూపాయల ఫీజు యిచ్చేశాడు.

''మళ్లీ ఓపాలువచ్చి చూడాల'' సీను బయటకి నడుస్తూ కోరాడు.

''అలాగే...'' సంత వైద్యుడు వెళ్లిపోయాడు.

నెలరోజుల్లో సుబ్బయ్య బాగా కోలుకున్నాడు. సీను రోజూవచ్చి చూసేవాడు. సీను ఆమె కళ్లకి గొప్పగా కనిపించాడు.

అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులుకొంటారు.

**తుల :—** మీ కార్యక్రమాల్లో వ్యతిరేకత యేర్పడుతుంది. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవంబాగుంటుంది. మీ ఆలోచనలు ఫలించగలవు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

**వృశ్చికం —** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారంఆఖరులోఅన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:—** వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభించగలవు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

**మకరం :—** సంతోషకరమైన వార్తలను వింటారు. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

**కుంభం:—** ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

**మీనం :—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో నూతన వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులుఏర్పడతాయి.

---

నాలుగురోజులుపాటు సీను రా లే దు. సుబ్బయ్య కంటే సీతాలే ఎక్కువ బాధ పడింది. కాలు కాలిన పిల్లిలా తిరిగింది. ఏపనీ తోచలేదు. ఆమె మనసు కూడ పరిపరివిధాలు పోయింది. సీను మామూలుగా తిరిగే ప్రదేశాలు చూసింది. కాని సీను కనిపించలేదు.

"రోగాన పడనేదుగందా!" కీడు శంకించింది మనస్సు.

ఆర్రాతి కాస్త పొద్దెక్కాక సీను వచ్చాడు. సుబ్బయ్య బయట పడుకుని మాలదాసరి పాటలు పాడుకుంటున్నాడు. సీతాలు అప్పుడే అన్నానికి కూర్చోబోతూ, స్వరంవిని రెండడుగులు వేసింది.

"సీనూ !"

"నేనే...యింకా కూడు తినలేదేంటి ?"

"నీకోసరం సూత్తన్నా"సీతాలు నవ్వింది.

"నేను తినలేదని ఎట్టా తెల్సు బుల్లీ !"

"లోపలకి నడు సెప్తా"

సీతాలుకి సీను రావడం చాల సంతోషంగావుంది. చేపల పులుసంతా అతడి కంచంలో వంచేసింది తెలియని మైకంలో! ఆమె కళ్లలోకి చూస్తున్న సీను యిది గమనించలేదు.

"ఎవరెసే ఆ మాట్లు ?" సుబ్బయ్య కేక పెట్టాడు.

"సీను...వన్నం బోంసేత్తన్నాడు..."

సుబ్బయ్య నెమ్మదిగా లోపలికి నడిచి వచ్చాడు. కర్రపెట్టె మీద కూర్చుని "ఏంట్రా బుల్లోడా సీతకన్నేశావ్ ?" అనడిగాడు ఆప్యాయంగా.

"కొంచెం పని తగిలినాది ... లైసుమీద తిరగడం లాభమే అయినా, ఆ సంపాదన రైటుకాదు. ఈయాల పదొత్తుంది. రేపు నాలుగే నత్తాది ? సెమ మూ మూ లే. అందుకే ఓవరుబిడ్జి కాడ చోటు చూసి హోటేలుకి పాక ఏయించాను. ముగ్గురం సేసుకున్నామంటే ఎంతయినా లాబం"

"ఓచోటు వుండి యాపారం సెయ్యడం చాల మంచిది.వంతెనకాడ మంచి టాఫిక్ వుంటుంది రేతిరికూడ లారీలు తిర్గుతాయి." ప్రోత్సాహంగా సుబ్బయ్య మాట్లాడాడు.

సీనుతో కల్సి పని చె య్య డ మ ం టే సీతాలుకి చాల ఆనందంగా వుంది. కళ్ల ముందు రక రకాల రంగు దృశ్యాలు కనిపించాయి.

"ఎప్పట్నుంచేటి ?" ఓరగా చూస్తూ అడిగింది.

"ఆదార్రం శాన మంచిదంట."

ఇంకా నాలుగురోజులు అనుకుంది సీతాలు.

* * *

ఓవర్బ్రిడ్జి దగ్గర చిన్నవీ పెద్దవీ చాల హోటల్లే లేవాయి. తీరా దిగాక చాలా భయం వేసింది సీనుకి. ఇంతమందిని తట్టుకుని తను ఏం లాభంతీస్తాడు. అని కంగారు పడ్డాడు. గల్లాపెట్టె దగ్గర సుబ్బయ్యని తీసేసి సీతాలుని కూర్చోపెట్టాడు. రోజల్లా కూర్చోవడం సుబ్బయ్యకీ బాధగా వుంది. తనకి విముక్తి రావడంతో సంతోషించాడు.

సీతాలు గల్లాపెట్టె దగ్గరకు రావడంతో అమ్మకాలు పెరిగాయి. రద్దీ ఎక్కువయింది. సీనుకి వూపిరి తిరగటంలేదు. పదార్థాలు రుచిగా లేకపోయినా సీతాలు అందం అందర్నీ లాక్కొస్తోంది. మొదట్లో సీతాలు. 'చూపులకి' చాల భయపడింది. సీను వున్నాడని ధైర్యం చెప్పుకుంది. క్రమంగా అలవాటయిపోయింది. తనూ మాట్లాడటం నేర్చుకుంది.

ఒకరోజున సీను బజారు నుంచి వస్తూ సీతాలుకి చీరె తెచ్చాడు. అదేం చీరో సీతాలుకి తెలియలేదు కాని ఖరీదైనదని తెలిసింది.

పావుగంటలో రాళ్లగాజులూ, జిగినీ గొలుసూ వేసుకుని కొత్త చీరతో ముస్తాబయింది అద్దంలో పతిబింబాన్ని తనివితీరా చూసుకుంది. కాని ఆ చిన్నద్దం పూర్తి అందాన్ని చూపలేకపోయింది.

సాయంత్రం హోటలు పలుచగా వుంది. సీను పెరట్లో సిగరెట్ కాలుస్తూ కూర్చున్నాడు సీతాలు ఛంగున పరుగెత్తింది.

"ఎట్టావున్నా ?"

సీను తేరపార చూశాడు అందానికి ముగ్ధుడై.

"యారోయిన్ నాగున్నావ్ ?"

"అట్టా పోల్కక...సీ..."

సీను నవ్వాడు

"సినిమాకి పోదాం రా సీనూ !" సీతాలుకి రోజులా కాకుండా బయటకిపోయి కాలక్షేపం చేసిరావాలనుంది సీనుతో కల్సి.

"కావల్తే మువెల్లు ... హోటేలు కట్టేసిపోతే ఎట్టా ? యాపారం పడిపోదూ..."

"ఓరోజుకేటిలెద్దూ."

సీను ఆమెని ఒప్పించడానికి రక రకాలుగా చెప్పాడు. సీతాలు వినలేదు. సీను చెబుతున్న కారణాలు సమంజసంగా తోచలేదు. సీను అయిదురూపాయిలు తీసియిచ్చి : "రిచ్చామీది పోయిరా ?" అన్నాడు.


సీతాలు క్రోధంగా లోపలికి వెళ్లిపోయింది.

**40 సం॥ అనుభవం**

వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
వివరములకు:
**రావ్ అండ్ రావ్** రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజిలాడ్జింగ్ ప్రక్కన, హైదరాబాద్-12.
ఆఫీస్ ఫోన్: 42870, ఇంటి ఫోన్: 38544


**ఉ చి త ము**

మీ ఇంటి వద్దనే శక్తివంతమైన 4 బ్యాండ్ ఆల్ వరల్డ్ "టెలి - నేషనల్" ట్రాన్సిస్టరును నెలసరి వాయిదా రు. 5/-పై పొందండి. ధర రు. 150/- 2 యేండ్లు గ్యారంటీ. ప్రతి సెట్టుతో ఉచితమైన్సు. ఆర్డరు నేడే పంపండి.



**LITZ AGENCIES (A.P.)**
**Post Box No. 1267,**
**Delhi-6.**

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేకచికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

**రావ్స్ క్లినిక్**
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

**దైవ దర్శనం**

అసలైనదైవరహస్యాలు తెలుసుకోకుండా రోజూ దైవపూజచేస్తే ఫలితం లేక పోగా, మానిన రోజున కీడు కలుగుతుంది. దైవాన్ని పొందిన వారెందరో వాల్మీకియ శిష్యులకు చెప్పిన అనేక దైవ రహస్యాలు దైవదర్శిని పుస్తకంలో ఉన్నాయి. అవి తెలుసుకొని మీ భక్తి శ్రమలకు తగ్గ ఫలితాలతో మీబాధల విముక్తి పొందండి. మూర్తిరచన. ధర రూ 10/- పోస్టేజి రూ 2/-. దేశసేవ. ఏలూరు-2 ఆంధ్రకు వ్రాస్తే మీకో పుస్తకం వి.పి. పోస్టులో వచ్చును.

# సీతాలు నిర్ణయం

మంచంమీద పడ్డాకా కన్నీళ్ళు ఆగలేదు. సీ...ఏమనిషి...ఓ సరదానేదు ... యాపారం ... యాపారం అంటాడు. ఈ డొక్క డే సేత్తున్నాడు మరి.

సీతాలు బాధపడటం సీనుకి అదోలా వుంది. కాని ఏమీ చెయ్యలేకపోయాడు. రద్దీ టైంలో హోటల్ మూసివేస్తే వచ్చేజనం కూడ రారు. అందులోనూ ప్రక్కన చాలా హోటళ్ళు వున్నాయి. నిలబడేదాకా జాగ్రత్తగా వుండక తప్పదు. పోనీ సుబ్బయ్యకి అప్పగించడానికి అతడికి శక్తి లేదు. ఎప్పుడూ నల్లమందు తింటూ పడుకుని వుంటాడు.

నెల రోజులు గడిచాయి.

సీను రెండువందలు నిల్వచెయ్యగలిగాడు. రాబోయేరోజులు మరింత మంచివని సీనుకి తోచాయి. ఇంకా ఏంచేస్తే హోటల్ పెద్దదవుతుందో ప్లాన్‌చేసి సుబ్బయ్యతో చెప్పాడో రోజున.

"బాగుందరబ్బి ... నాదోమాటినికో!" సుబ్బయ్య మంచం మీద నుంచి లేచి కూర్చున్నాడు. ఆమాట చెప్పాలని చాల రోజుల నుంచి అనిపిస్తోంది.

"సెప్పు..."

"నా వయేసు అయిపోనాది. రునంగాబోల మనం కల్సుకున్నాం. మంచే జరుగుతున్నాది. సీతాలుకి నీకు మనువయిపోతే నాకేయిశారం లేదురా సీనూ...ఏవంటావ్ ?"

సీను ఏమంటాడు ? సీతాలు పెళ్ళాం కావాలని అతడెన్నడో నిశ్చయించుకున్నాడు. కాని కాస్త కుదుటపడ్డాక చేసుకుందామని భావించాడు. సీతాలు కూడ తనంటే యిష్టపడుతున్నట్లే భావించాడు.

"అలాగే తాతా!"

సుబ్బయ్య దానితో వూరుకోలేదు. రోజుకి పదిసార్లు చెబుతున్నాడు. సీను యిక దాటివెయ్యలేక ముహూర్తం పెట్టించి తీసుకువచ్చాడు.

ఆరోజు బజారు అంతా బంద్ జరుగుతోంది దుకాణాలు మూసివున్నాయి. సీను వచ్చేసరికి సీతాలు సినిమా పత్రిక తిరగేస్తోంది. సుబ్బయ్య కూర్చునే కునికిపాట్లు పడుతున్నాడు.

"ఎల్లుండి రెడీగా వుండు పిల్లా!" సీను ఆమె ప్రక్కన కూర్చుంటూ అన్నాడు.

విషయం విని సుబ్బయ్య ఆనందించాడు. సీతాలు దిగులుపడింది. "అట్టాగా" అంది నిర్లిప్తంగా.

సీను యివేం గమనించలేదు. పెళ్ళికి సంబంధించిన కబుర్లు సుబ్బయ్యతో చెబుతున్నాడు. సీతాలు అక్కడ్నుంచి లేచిపోయింది.

"సిగ్గు కాబోలు" అనుకున్నాడు సీను.

ఆరాత్రి సీతాలు నిద్రపోలేదు — ఆ విషయం ఎలాచెప్పాలో రిహార్సల్ వేసుకుంటోంది. వెంటనే చెప్పెయ్యడానికి నిర్ధారణ చేసుకుంది. కాని అంతలో ధైర్యం జారిపోయింది.

వరండాలో గాఢంగా నిద్రపోతున్నాడు సీను. దీపం వెలుగులో అమాయకమైన ముఖాన్ని చూస్తూ చాలసేపు కూర్చుంది సీతాలు. 'నాకిష్టంలేదు' అనుకుంటూ.

* * *

లారీ ఆగింది. సిగరెట్ పీలుస్తూ ముత్యాలు దిగాడు. గల్లాపెట్టె దగ్గర సీతాలు ఆలోచిస్తూ పడుకుంది. సీను సరుకులుకోసం బజారుకెళ్ళాడు.

ముత్యాలు తట్టి 'సేను' అన్నాడు. సీతాలు ఛంగున లేచి కూర్చుంది. ముత్యాలుని చూడగానే ఆమెకళ్ళలో దీపాలు వెలిగై.

"ఏమి టలావున్నావ్?" ముత్యాలు ప్రక్క కుర్చీలో కూర్చున్నాడు.

"మా అయ్య పోయినాడు."

ముత్యాలు విచారం ప్రకటిస్తూ 'నేను వచ్చేసరికి బాగున్నాడే' అన్నాడు.

"ఆడుచావకపోతేనామనువై పోయేదిసీనుతో. పదిరోజులలో వత్తానని నెలకా రావడం?"

ముత్యాలు నల్లగా వుంటాడు. లావుగా వుంటాడు. లారీ డ్రయివరుగా ఆమెకి పరిచయమయాడు. అతని మాటల్లోని గారడీకి సీతాలు పరవశించిపోయింది. ఆమె సరదాలకి తగ్గట్టే ముత్యాలు మాట్లాడేవాడు. సీతాలుకి కొండెక్కినట్లయింది. సీనువల్ల గాయపడిన మనస్సు తేరుకుంది. సీను కేవలం ఒక యంత్రంగా కనిపించాడు. ఒక సరదా లేదు పాడూ లేదు. సీతాలు సినిమాలలోలాగ ప్రేమించుకుంటూ, పార్కులలో పరుగులు తీస్తూ జీవించాలని కన్న కలలు అతడివల్ల తీరవని నిర్ణయించుకుంది. యింతలో ముత్యాలు కనిపించాడు.

ముత్యాలు ఆమెని దగ్గరకు తీసుకున్నాడు. కళ్ళలోకి వంగి చూస్తూ "సిటీ రూట్‌కి

మారిపోతున్నా సీతాలూ! అందుకే ఆలస్య మయింది. యిక ఏవూరు తిరగక్కర్లేదు" చెప్పాడు.

"నిజమా !"

"నిజం." సీతాలుని ముద్దు పెట్టుకుని "త్వరగా తెములు మరి......" అన్నాడు.

తూరీగలా ఎగిరి లోపలకి వెళ్లింది. బట్టలు సంచీలో పెట్టుకుంది. ముత్యాలు తెచ్చిన చీర కట్టుకుంది. 'ఏమిటి ఆలస్యం?' అంటూ ముత్యాలు లోపలికి వచ్చాడు. సీతాలు అద్దంలో మొహం చూసుకుంటోంది ముత్యాలు పూలదండని ఆమె కొప్పులో


# ఆమె పళ్లకు శాశ్వతమైన ఆధారాన్నివ్వండి.





ప్రపంచ ఆరోగ్య సంస్థ జరిపిన పరిశోధనఫలితాలంగా స్కూలు పిల్లలలో 89% పిల్లలకు చిగుళ్ళ బాధవుందని తెలుస్తోంది. డాక్టరు జె. పి. గ్రీన్ బొంబాయిలో 811 మంది స్కూల్ పిల్లల పళ్ళు పరీక్షించగా, వారిలో 89% పిల్లలకు చిగుళ్ళ బాధవున్నట్లు తేలిందని, యునైటెడ్ నేషన్స్ యొక్క ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా తెలుస్తోంది. ఇదే విధంగా, కలకత్తాలో కూడా, 1424 మంది పిల్లలను పరీక్షించగా ఈ విషయం తిరిగి ధృవపడింది.

**అందుచేత ఆమెకు, తన పళ్లను బ్రష్ చేసుకొనే సమయంలో, చిగుళ్ల మాలిష్‌కు ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు ఉపయోగించడం నేర్పండి**

పళ్ల, చిగుళ్ళ సంరక్షణ కోసం ప్రత్యేకంగా తయారుచేసారు.

మీ అమ్మాయి పాలపళ్లు ఊడిపోవడానికి ముందే, ఆమె పళ్ల, చిగుళ్ళ సంరక్షణకోసం, ఫోర్ హాన్స్ టూత్ పేస్టు ఉపయోగించడం నేర్పండి. ప్రతిరాత్రి, ఉదయము ఫోర్ హాన్స్‌తో పళ్లను సంరక్షణచేసూంటే, ఆమె పళ్ల ఆరోగ్యకరమైన చిగుళ్ళ దిట్టమైన పునాదులపై లేస్తాయి. గుర్తుంది కదూ, ఫోర్ హాన్స్ టూత్ పేస్టులో గల ఒక ప్రత్యేక 'ఎస్ట్రింజెంట్' పదార్థము, చిగుళ్ళకు గుణకారియని. తరచు అమ్మాయిని, దంతవైద్యుని దగ్గరకు తీసుకెళ్లడం మరచి పోకండి.

ఫోర్ హాన్స్ కుటుంబమంతటికీ మంచిది.

ఉచితం! "పళ్ల మరియు చిగుళ్ళ సంరక్షణ" అనే పేరుగల పుస్తకం. దయవుంచి పోస్టు ఖర్చులకోసం 25 పైసల స్టాంపుతో ఈ క్రింది చిరునామాకు వ్రాయండి. ఫోర్ హాన్స్ డెంటల్ అడ్వైజరీ బ్యూరో డిపార్టుమెంట్ P 100 పోస్టు బ్యాగ్ నెం. 1146, బొంబాయి 400 020 ఏ భాషలో కావాలో వ్రాయండి.






**ఫోర్‌హాన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు**

154-203 TL

## సీతాలు నిర్ణయం

పెట్టాడు.

''సీతా...'' పరుకులతో సీను అరుస్తూ లోపలికి వచ్చాడు. యిద్దర్నీ చూసి విస్తు పోయాడు. సీతాలు రవ్వంత బెదిరినా, సర్దుకుని పంచీతీసుకుని, 'ముత్యాలుని మనువు చేసుకుంటా' అని చెప్పి ముందుకు నడిచింది. ముత్యాలు వెంటపడ్డాడు.

సీను భారంగా గుమ్మంలో నిలబడి పోయాడు.

సీతాలు తిరస్కారం, కొట్టిన దెబ్బ సవాల్ చేస్తోంది.

లారీ కదిలింది సీతాలు గలగల నవ్వింది. ముత్యాలు పరవశించిపోయాడు. వెనక్కి తిరిగి చూశాడు.

సల్లబడిన సీను కనిపించాడు. లారీ రోడ్డు ఎక్కింది.

## సైనిక సమాచార్

రక్షణదళాల సచిత్ర వారపత్రిక సైనిక సమాచార్ 1975 వార్షిక సంచిక మా కార్యాలయం చేరింది. మధ్య మధ్య ఎన్నో రంగులతో నున్నని అందమైన బొమ్మలు ఫొటోలుగల ఈ సంచికలో 138 పుట లున్నాయి. పురోగామి దేశం మహిళా శక్తి, స్వతంత్ర రక్షకులు రసమయిలోకం, కదంబం అనే విభాగాల క్రింద వ్యాసాలు, గేయాలు

